# MODEL PAPER FOR TELUGU – Andhra (107) FOR THE ACEDEMIC YEAR 2021 -22

## TERM – II

**CLASS – XII (107)** **MAX MARKS – 40** **TIME: 2Hrs**

---

**భాగము - ఎ**

**1.ఈ క్రింది వానిలో ఒక దానిని గూర్చి అడిగిన విధంగా రాయండి. 1×3=3**

i ) క్రింది పద్యపానికి గురు,లఘువులు గుర్తించి గణ విభజన చేసి ఏ పద్యమో,తెలిపి యతి స్థానం గుర్తించండి.

' నీరము తప్త లోహమున నిల్చి యనామకమై నశించి నా '

ii ) ' మత్తేభం ' వృత్త పద్య లక్షణాలను తెలపండి.

**2. ఈ క్రింది వానిలో ఒక దానిని గూర్చి అడిగిన విధంగా రాయండి. 1×3=3**

i ) " వదిన ముందరికి అరుగుదెంచె పుత్తడి బొమ్మ రీతి పొలతి సుభద్ర " దీనిలో ఏ అలంకారము ఉన్నదో తెలిపి , దానిని వివరించండి

ii ) " అతిశయోక్తి అలంకారము " ను లక్ష్య , లక్షణ సహితంగా వివరించండి.

**భాగము - బి**

**3. క్రింది గద్యాంశాన్ని చదివి ,దిగువ ఇచ్చిన ప్రశ్నలకు తగిన సమాధానం రాయుము? 3×2=6**

తెనాలి రామకృష్ణుడు శ్రీ కృష్ణదేవరాయలు ఆస్థానములోని కవీంద్రులు. నియోగి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. అష్టదిగ్గజములలో సుప్రసిద్ధులు. ఈయనని తెనాలి రామలింగ కవి అని కూడా అంటారు. అవిభాజ్య విజయనగర సామ్రాజ్య చరిత్రలో ఈయన ప్రముఖులు. తొలుత సాధారణ వ్యక్తి అయిన రామకృష్ణులు, కాళీమాత వర ప్రసాదం చేత కవీశ్వరులయ్యారు. గొప్ప కావ్యాలు విరచించారు. కానీ తెలుగు వారికి ఆయన ఎక్కువగా హాస్య కవిగానే పరిచయం. ఆయనకు వికటకవి అని బిరుదు ఉంది. ఆయనపై ఎన్నో కథలు ఆంధ్ర దేశమంతా ప్రాచుర్యములో ఉన్నాయి.మొదట్లో రామకృష్ణుడి ఇంటి పేరు గార్లపాటి అని, తెనాలి నుండి వచ్చారు కనుక తరువాతి కాలంలో తెనాలి అయినది అని ఒక నానుడి. సత్తెనపల్లి మండలంలోని లక్కరాజుగార్లపాడు గ్రామానికి చెందిన గార్లపాటి **రామయ్య, లక్ష్మాంబల** సంతానం రామలింగయ్య. ఆయన తాత సుదక్షిణా పరిణయం రాసిన అప్పన్న కవి. వీరికి ఇద్దరు సోదరులు వరరాఘువకవి, అన్నయ్య. రామకృష్ణుడి స్వస్థలం తెనాలి. ఇదే గ్రామాన్ని ఆయన అగ్రహారంగా పొందినాడు. రామలింగయ్య తాత, ముత్తాతలు గార్లపాడు లోనే నివసించారు. ప్రస్తుతం గ్రామ బొడ్రాయి ప్రతిష్ఠించిన ప్రాంతంలోనే రామకృష్ణుల వారి ఇల్లు ఉండేదని గ్రామస్తుల నమ్మకం. క్రీ.శ. 1514 నుంచి 1575 వరకు రామలింగయ్య జీవించారు. చిన్నతనంలోనే తల్లిదండ్రులు మరణించడంతో మేనమామ తెనాలి అగ్రహారమైన తూములూరుకు తీసుకువెళ్లారు.

**ప్రశ్నలు:**

i ). తెనాలి రామకృష్ణ కవి తల్లిదండ్రులు ఎవరు ? తాత ఎవరు ?

ii ) తెనాలి రామకృష్ణ కవి తెలుగు వారికి ఎలా పరిచితులు ? ఎవరి వరం చేత కవీశ్వరులయ్యారు?

iii ) రామకృష్ణ కవి ఇంటి పేరు ఏమిటి ? తరువాత ఎలామారింది ?

భాగము - సి

**4. క్రింది వానిలో ఒకదానికి 200 పదాలలో వ్యాసం వ్రాయండి.** **1×5=5**

i ) డిజిటల్ ఇండియా.

ii ) విద్యార్థులు. సంఘ సేవ.

iii ) నూతన విద్యా విధానం 2020

భాగము - డి

**5. క్రింది వానిలో ఒక దానికి 20 వాక్యాలలో సమాధానం రాయండి.** **1×4=4**

i ) ఆడిదము సూరకవి చాటుపద్యాన్ని వివరించండి?

ii ) నీకు తెలిసిన వేమన నీతులను సోదాహరణంగా వివరించండి?

6. క్రింది వానిలో ఒకదానికి అర్థ , సందర్భాలని వివరించండి.1×2 = 2

i ) .కొండ అద్దమందు కొంచెమై యుండదా.

ii ) పన్నుగ పలనాటి సీమ ప్రజ లందరికిన్

**7. క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతి పదార్థ , తాత్పర్యములు రాయండి.** **1×4=4**

i ) విపరీత ప్రతి భాషలేమిటికి నుర్వీనాధ! ఈ పుత్ర గా
త్ర పరిష్వంగ సుఖంబు. సే కొనుము ముక్తాహార కర్పూర సాం
ద్ర పరాగ ప్రసరంబు జందనము జంద్ర జ్యోత్స్న యుం బుత్ర గా
త్ర పరిష్వంగమునట్లు జీవులకు హృద్యంబే కడున్ శీతమే ?

ii ) తమ్ముని గూడి పుణ్య గుణ ధాముఁడు, రాముఁడు వచ్చి మాల్యవం
తమ్మున సైన్య సంఘము ముదంబునఁ గొల్వఁగ నుండి, భూమిపై
మిమ్ములఁజూచి రండనుచు మేటి కపీంద్రులఁ బుచ్చి, యందు మొ
త్తమ్ముగ మమ్ముఁ గొందఱను దక్షిణ భాగము చూడఁ బంపుచున్

**8. క్రింది వానిలో ఒక దానికి 20 వాక్యాలలో సమాధానం రాయండి.** **1×4=4**

i ) గృహస్థ ధర్మం గొప్పతనం గురించి శకుంతల తెలిపిన తీరును వివరించండి ?

ii )శ్రీరాముని వీరత్వమెట్టిది ? వివరించండి ?

**9.క్రింది వానిలో ఒక దానికి 20 వాక్యాలలో సమాధానం రాయండి.** **1×4=4**

i ) " ఆశ ఖరీదు అణా " పాఠంలోని తాత పాత్ర స్వభావం ఎట్టిది ?

ii ) " తెరిచిన కళ్లు " నాటికలో , డాక్టర్ కళ్ళను సత్యం ఏ విధంగా తెరిపించాడు ?

**10.క్రింది వానిలో ఒక దానికి 20 వాక్యాలలో సమాధానం రాయండి.** **1×5=5**

i ) శతక లక్షణాలను తెలిపి , ఒక భక్తి శతకం గురించి క్లుప్తంగా రాయండి ?

ii ) పెద్దన కవిత్వం ఎటువంటిది ?

***